19 ANNIVERSARY YEAR

నేటిధాత్రి

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన రెవెన్యూ ఆఫీసర్, బిల్ కలెక్టర్



నిర్మల్,నేటిధాత్రి:
నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని ఏఎన్ రెడ్డి కాలనీకి చెందిన ఆర్టీసీ కంట్రోలర్ గోపాల్ రెడ్డి తన ఇంటి నెంబర్ నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఇంటి నెంబర్ ఇవ్వాలంటే రూ.3,500 లంచం ఇవ్వాలని రెవెన్యూ ఆఫీసర్ గంగాధర్, బిల్ కలెక్టర్ నవంతు డిమాండ్ చేశారు. చేసేది లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచేన మేరకు మంగళవారం గంగాధర్, నవంతుకు లంచం ఇస్తుండగా ఏసీ బీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బుధవారం 24-01-2024 సంపుటి : 19 సంచిక : 253 పేజీలు : 8 రూ॥ 6.00







కొట్లాడి సాధించుకున్న జిల్లాల కోత కుదరదు.

# జిల్లాలను గిచ్చితే రచ్చ, రచ్చే

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888



- కొత్త జిల్లాల కుదింపైనా, కత్తిరింపైనా కయ్యమే!
- కుదింపు పేరుతో ప్రభుత్వం కత్తిరింపు కుయుక్తులు.
- అశాస్త్రీయత పేరుతో పేను గొరుగుడు పనే..

మా జిల్లా వద్దన్నవారెవరైనా వున్నారా? కుదించమని సూచించారా? ప్రజలనుంచి వచ్చిన డిమాండ్లే కొత్త జిల్లాలు!

## చల్లగా వున్న తెలంగాణలో రాజకీయ వేడితో చలికాచుకుంటారా?

- జిల్లాల కుదింపు అసాధ్యం.
- సిరిసిల్లకు జెల్లకొడతారా?
- ములుగును ముంచగలరా?
- పాలమూరు పార్టులు పేర్చుతారా?
- ఖమ్మం జిల్లా క్రోడీకరిస్తారా?
- మళ్ళీ ఉద్యమాలు ఎగదోయాలని చూస్తున్నారా?

హైదరబాద్,నేటిధాత్రి:
ఒక ప్రశ్నకు వంద సమాధానాలు ఫరవాలేదు. అంతేకాదు వంద ప్రశ్నలకు కూడా ఒకే సమాదానం వుండేలా కూడా చూసుకోవాలి. వైద్య పరిభాషలో సర్వ రోగ నివారణిలా వుండాలి. ఎందుకంటే అదే పరిపాలనలో మరింత పారదర్శకతను ఆవిష్కరిస్తుంది. సమాధానాలు వెతుక్కునేంత పని ప్రజలకు లేకుండా చేస్తుంది. అందుకే పరిపాలనలో కొనసాగింపుండాలే కాని, కుదుపులు, కుదింపులు వుండకూడదు. కత్తిరింపులు కొన్ని విషయాలలో అసలే వుండకూడదు. జనం కావాలని కోరుకున్నవాటిని ముట్టుకోవడం అంటే మళ్లీ సమస్యను మొదటికి తెచ్చినట్లే. నిజంగానే ఏ పాలకులైనా చిన్న చిన్న తప్పిదాలు చేయొచ్చు. వ్యవస్థీకృతంగా జరగొచ్చు. అలాంటప్పుడు వ్యవస్ధనే రూపు రేఖలు మార్చాలనుకుంటే మొదటికే మోసం వచ్చే ప్రమాదం కూడా వుంటుంది. ఆపరేషన్ చేసిన ఆరోగ్యం కుదుటపడేయాల్సిన చోట, అవయవమే తీసేస్తా? అంటే అది వైద్యమనిపించుకోదు. అలాగే పాలకులు తీసుకునే నిర్ణయాలు జనామోదం పొందేలా వుండాలి. జిల్లాల విషయంలో కొత్త ప్రభుత్వం వేలు పెట్టడం అంటే తేనెతుట్టెను కదిలించడమే. ఇది ఎవరికీ మంచిది కాదు. ప్రభుత్వాలు సహజంగా ప్రజా వ్యతిరేక చర్యలు చేపట్టాలని ఎప్పుడూ అనుకోవు. ప్రజల ఆలోచనల నుంచే పాలకులు కొన్ని ప్రయత్నాలు మొదలుపెడతారు. అది కొన్ని సార్లు చిన్నచిన్న పొరపాట్లు జరగొచ్చు. అంత మాత్రాన ప్రయత్నమే తప్పని అనుకోకూడదు. ఇప్పుడు అదే జరుగుతోంది. పరిపాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వం తెలంగాణలోని పది జిల్లాలను 33 జిల్లాలగా విభజించింది. అధికార యంత్రాంగాన్ని కూడా అందుకు అనుగుణంగా మార్చివేసింది. ఏ అధికారి ఎలా పని చేయాలి. ఎంత వరకు పనిచేయాలి. ఎన్ని ఇన్‌చార్జిలుగా తన పనిని విభజించుకోవాలన్నదానిపై అధికారులకు కూడా ఓ స్పష్టత వచ్చింది. అలాంటి దాన్ని మరోసారి సరిచేయాలనుకోవడం తప్పు కాదు. కాని శాస్త్రీయత పేరుతో మళ్లీ కొంత గందరగోళం సృష్టిండం మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందికరమైన పరిస్ధితి రావొచ్చు. ఎందుకంటే ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచి గెలిపించారు. ఇప్పుడు అదే గ్రామీణ ప్రాంతాలలో మరోసారి ఆత్మగౌరవం అన్నది నిద్రలేపే ప్రయత్నం చేయొద్దు. గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన శాస్త్రీయంగా జరగలేదన్నది కొంత వరకు వున్న మాటే అయినా పాలనా పరంగా చాలా దూరం వెళ్లింది. ఇప్పుడు మళ్లీ మానిన గాయాన్ని రేపడం వల్ల ఎవరికీ మేలు జరగకపోవచ్చు. ప్రభుత్వం వేసిన కమీషన్ అవే జిల్లాలను సమర్ధిస్తే ప్రభుత్వం పరువు పోతుంది. కొన్ని మార్పులు కోరితే, వాటి అమలుకు ప్రభుత్వం పూనుకుంటే వ్యతిరేకత వస్తుంది. ఎలా చూసినా ప్రభుత్వానికి ఇబ్బందికరమే...కమీషన్ వేశాక ఏదో ఒకటి చేయకపోతే ప్రభుత్వం చేతగాని తనం కూడా అవుతుంది. కాకపోతే చిన్న, చిన్న సమస్యల కోసం తేనెతుట్టెను కదిలించడం అన్నది సరైంది కాకపోవచ్చు.

**జిల్లాల పునర్వ్యవస్ధీకరించేందుకు ప్రత్యేకంగా ఓ కమీషన్ ఏర్పాటు చేస్తామని ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ప్రకటన చేయడం జరిగింది.**

ఈ కమీషన్ జిల్లాల విభజనపై సమగ్రమైన అధ్యయనం చేసి, ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇస్తుంది. ఇంత వరకు బాగానే వుంది. కాని కమీషన్ తన అధ్యయనం తర్వాత దాన్ని ప్రజల ముందు వుంచి, మళ్లీ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుందని చెప్పడమే అసంబద్ధం. ఎందుకంటే ముందు ఎక్కడైనా ప్రజాభిప్రాయ సేకరణ చేపడతారు. అది ముందు జరగాల్సిన విషయం. ప్రజాభిప్రాయంలో వెల్లడైన అంశాలతో కమీషన్ ఒక అధ్యయనం చేసి, ఒక కూర్పు చేస్తే దానికి శాస్త్రీయత వుంటుంది. కమీషన్ ఒక రిపోర్టు ఇచ్చిన తర్వాత అది ప్రభుత్వం భహిర్గతం చేయకుండా దాచినా సరైంది కాదు. ఒక వేళ బైటపెట్టి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినా ప్రజలు అంగీకరించే పరిస్ధితి వుండదు. గతంలో అనేక కమీషన్లు చూశాం. కాని ఏదీ అమలు చేసిన దాఖలాలు లేవు. ఇప్పుడు కూడా అదే జరుతుంది. ఒక వేళ ప్రభుత్వం పూర్తి స్ధాయిలో దృష్టిపెట్టి కమీషన్ పని త్వరగా పూర్తి చేసి రిపోర్టు ఇచ్చినా, రాజకీయ కోణంలో ప్రభుత్వం వెనకడుగు వేయొచ్చు. దాంతో పుణ్య కాలం పూర్తి కావొచ్చు. ప్రభుత్వం అబాసు పాలు కావొచ్చు. జిల్లాల విభజన సమయంలో కొన్ని ఉద్యమాలు తీవ్రంగా సాగిన సందర్భాలు చూశాం. జనగామ ప్రాంతం గతంలో నిజాం హయాంలో నల్లగొండ జిల్లాలో వుండేది.

**ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వరంగల్ జిల్లాలోకి వెళ్లిపోయింది.**

అప్పటి నుంచి జనగామకు వరంగల్‌తో అనుబంధం పెరిగింది. జిల్లాల విభజన సమయంల జనగామను హన్మకొండ జిల్లాలో అలాగే వుంచినా బాగుండేది. కాని గత ప్రభుత్వం తొలుత యాదాద్రి, భువనగిరి జిల్లాలో కలిపింది. దాంతో జనగామలో పెద్దఎత్తున ఉద్యమం సాగింది. నిజానికి కేసిఆర్ ప్రభుత్వం అశాస్త్రీయతను ప్రదర్శించింది. అయితే జనగామ ప్రాంతం భువనగిరి పార్లమెంటు పరిధిలోకి వెళ్లింది. దాన్ని దృష్టిలో వుంచుకొని గత ప్రభుత్వం జనగామను యాదాద్రిలో కలిపారు. కాని పోరుగడ్డ జనగామ అందుకు అంగీకరించలేదు. తెలంగాణ ఉద్యమం జరిగినంత కాలం 144 సెక్షన్ అమలులో వున్న జనగామలో, తెలంగాణ వచ్చాక కూడా అదే సెక్షన్ అమలులో వుంది. అయినా ప్రజలు వెనక్కి తగ్గలేదు. తెలంగాణ కోసం ఎంత ఉద్యమం చేశారో...జిల్లా కోసం కూడా అంతే ఉద్యమం చేశారు. తెలంగాణలో ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, వనపర్తి, ములుగు, జనగామలు చిన్న జిల్లాలుగా గుర్తించారు. మరి జనగామను ప్రభుత్వం ముట్టుకునే ప్రయత్నం చేస్తే మళ్లీ ఉద్యమం మొదలౌతుంది. తెలంగాణలో జరిగిన ఈ అశాస్త్రీయతను చూసిన తర్వాతే ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన జిల్లాల విభజన పార్లమెంటు స్ధానాలను దృష్టిలో పెట్టుకొని చేశారు. అయితే 2026లో మళ్లీ దేశ వ్యాప్తంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల డీ లిమిటేషన్ వుంది. అప్పుడు మారితే ఏం జరుగుతుందన్నది అక్కడ కూడా ఆగమ్య గోచరమే అవుతుంది. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు నియోజకవార్గల వారిగా జిల్లాల విభజన చేపడితే, డీలిమిటేషన్ సమస్య మళ్లీ ముందుంది. దాంతో సమస్య మళ్లీ మొదటికి రావొచ్చు.

**ఇదంతా లేనిపోని పితలాటమమే తప్ప ప్రయోజనం వుండదు.**

ఎందుకంటే ములుగు జిల్లా కోసం ప్రస్తుత మంత్రి సీతక్క ఎంతో కాలం పోరాటం చేసి సాదించుకున్నారు. ఇప్పుడు ఆమె మంత్రి వర్గంలో వున్నారు. ప్రభుత్వం ఒక వేళ మంత్రి వర్గంలో ములుగు జిల్లాలను తొలగించాన్న దానిపై చర్చ వస్తే ఏం చేస్తారు? ఒక వేళ ఆమె జిల్లారద్దుకు అంగీకరించకపోతే ప్రభుత్వానికి తలనొప్పి. ఒక వేళ ఒప్పుకుంటే జిల్లా సాధన కోసం రాజకీయ ప్రయోజనం కోసమే ఉద్యమం చేసిందన్న అపవాదు మూట గట్టుకుంటుంది. అంతే కాకుండా జిల్లా ఏర్పాటు కావడం వల్లనే ములుగులో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం జిరిగింది. ఆ పనులు కూడా పూర్తి దశలో వున్నాయి. ఒక వేళ ములుగు జిల్లా రద్దు అంటే ముందు ప్రభుత్వం మీద తిరుగుబాటు చేయాల్సిన పరిస్ధితి అక్కడే మొదలు కావొచ్చు. అందుకే పరిపాలన సాఫీగా సాగే పనులకు పూనుకుంటేనే ఎంతైనా మంచిది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

| | | |
|---|---|---|
| **19 ఏళ్ల వసంతం** మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి. -ఎడిటర్ | **నేటిధాత్రి**® నిష్పక్షపాత వార్తల నిజరూపం |  |




CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

బుధవారం 24-01-2024 సంపుటి : 19 సంచిక : 253 పేజీలు : 8 రూ॥ 6.00




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# ఆప్తుడు.. అందరివాడు






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888




- అన్ని వర్గాల ప్రజలకు బంధువు.
- అన్ని పార్టీల నేతలకు అజాతశత్రువు.

## పేదలకు పెన్నిధి...

- ఆప్తులకు అన్నార్థుడు...
- సాయం కోరి గడపలోకొస్తే వట్టి చేతులతో పంపడు.
- దానగుణం.. రజోగుణం వున్న రవిచంద్రుడు.
- ఎప్పుడూ చిరునవ్వుతో వెలిగే సూర్యుడు.
- అందరినీ ప్రేమగా పలకరించే చల్లని మనసున్న చంద్రుడు.



హైదరాబాద్,నేటిధాత్రి:

సత్యం, సుహృద్భావం, సమ్మతం, నిర్మలం, దరహాసం మనిషికి ఆభరణాలు. వ్యక్తి జీవితంలో ఆనందాన్ని సంతోషాన్ని నింపడమే కాదు, వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేవి. అవి నిండుగా, మెండుగా వుండేవారు జీవితంలో ఎదురులేని, తిరుగులేని శక్తియుక్తులు సాధించి, ఉతన్న స్థాయికి చేరుకుంటారని పెద్దలు చెబుతుంటారు. పట్టుదల, పరిశ్రమ, కార్యదీక్ష, ఎంచుకున్న లక్ష్యం స్థిరమైంది,నిత్యమైంద్కెతే గమ్యం చేరడం సులువంటారు. అలాంటి వ్యక్తిత్వం, ఇలాంటి మార్గం ఎంచుకొని విజయాలలో ఉన్నత శిఖరాలు అందుకొని, తెలుగు రాష్ట్రాలలో అందరికీ తెలిసి, గుర్తుపట్టగలిగే నాయకుడు వద్దిరాజు రవిచంద్ర. ఆయన ఒక గొప్ప వ్యాపార వేత్త. కాని అందరికీ ఒక తెలంగాణ ఉద్యమ కారుడిగానే చాలా వరకు పరిచయం. వితరణశీలిగా మరింత మందికి తెలిసిన దయామయ గుణం. సంపాదనా పరులు ఎంతో మంది వుండొచ్చు. కాని వితరణశీలురు బహు అరుదు. అడిగిన వారికి లేదనడు. ఇంటికొచ్చిన వారికి కాదనడు. దేవాలయాల నిర్మాణం అంటే ఒక్క క్షణం కూడా ఆలోచించడు. బడుల నిర్మాణం అంటే సాయం చేసేందుకు ఎప్పుడూ ముందుంటాడు. పేదలకు అండగా వుంటాడు. వారిని ఆదుకుంటాడు. తాను సంపాదిం చిన దానిలో పేదల కోసమే ఎక్కువ ఖర్చు చేస్తుంటాడు. పది మందిలో అందరూ సమాన గౌరవంతో బతకాలని కోరుకునే సామాజిక వేత్త ఆయనలో దాగివ న్నారు. అందుకు ఏద్కెనా గొప్ప కార్యక్ర మం చేయాలన్నా, ఏద్కెనా ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టా లన్నా తెలుగు రాష్ట్రాలలో ముందు గుర్తొచ్చేవారిలో వద్దిరాజు ఒకరు. అదే ఆయనకున్న గొప్ప గుణం. అందుకే ఆయన అందరికీ సుపచితం.

### వద్దిరాజు రవిచంద్ర...అనే పేరు తెలియని తెలంగాణ వాది లేడు.

నాయకుడు లేడు. పార్టీ లేదు. వ్యాపార సామ్రాజ్యంలో రారాజు.. .వ్యక్తిగత జీవితంలో మహారాజు. వితరణలో కర్ణుడంతటి పేరు సంపా దించు కున్నాడు. పుట్టిన ఊరు, తాగే నీరు, పీల్చే గాలి కూడా జీవితాలపై ప్రభా వం చూపుతుందని చెప్ప డానికి మన కళ్ల ముందు చాలా మంది కనిపిస్తుం టారు. అలాంటి గొప్ప ఆలోచనలు, మనస్తత్వం కలబోసిన వ్యక్తే వద్దిరాజు. ఎందుకంటే కుటుంబ నేపథ్యం ఎంత గొప్పదో, ఆయన పుట్టిన ఊరు కూడా అంత ప్రత్యేకమైంది. కాకతీయలు మొదట పాలించిన నేల. అరి గజకేసరి అనే బిరుదుతో ప్రసిద్ధిగాంచిన కాకతీయ మొదటి ప్రోలరాజు నిర్మాణం చేసిన గ్రామం కేసముద్రం.

గణపతి దేవుడు సోదరి మైలాంబ, తన తల్లి బయ్యాంబ పేరు మీద నిర్మాణం చేసిన బయ్యారం దరిదాపు ప్రాంతం. ఇవన్నీ వున్న మహాబూబాద్ జిల్లా అంటే ఒకప్పుడు కవులకు కాణాచి. సాహితీ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం. తొలి తెలుగు పత్రిక తెనుగు ఆవిష్కరణ జరిగిన ఇనుగుర్తి గ్రామం రవిచంద్ర స్వస్థలం. ఆ జిల్లా తొలి తరం స్వతంత్ర కాకతీయ రాజరిక పాలనకు నెలవు. అలాంటి ప్రాంతంలో పుట్టి పెరి గిన వారిలో దేశాన్ని ఏలిన మాజీ ప్రధాని పివి కూడా వున్నారు. ఆ ప్రాంతం లో వ్యా పార సామా జ్యంలో నెంబర్ వన్‌గా పేరు గాంచిన వద్దిరాజు రవిచంద్ర వున్నారు.

### వద్దిరాజు రవిచంద్రది వ్యవసాయ కుటంబం. వ్యాపారాలు ఆదినుంచి నెరుపుతున్న కుటుంబం.

కిరాణ వ్యాపారం నుంచి 1972లో రైస్ మిల్లు వ్యాపారం, ఆ తర్వాత అంచెలం చెలుగా గ్రాన్కెట్ వ్యాపారం ఇలా ఒక్కొ మెట్టు ఎదుగుతూ వచ్చారు. తిరుగులేనిశక్తిగా ఎదిగారు. బ్లాక్ గ్రాన్కెట్ వ్యాపారంలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నారు. పెద్దగా పైకి ఆయన ప్రజల్లో కనిపించినట్లు అనిపించకపోయినా ప్రజలంటే ఆయనకు ఎంతో ఇష్టం. పేదలకు సాయం చేయడమంటే కూడా ఎంతో సంతోషం. వారి కళ్లలో ఆనందం చూడాలని కోరుకుంటారు. అందుకే ఆయన సన్నిహితులు, హితులు,మిత్రులు, బంధువులు, ఆఖరుకు తన వద్ద విధుల్లో వుండే చిన్నా, పెద్ద ఉద్యోగులను కూడా ఆయన ఎంతో ప్రేమగా చూసుకుంటారని అంటుంటారు. అందుకే ఆయనంటే చాలా మంది ఇష్టపడుతుంటారు. పార్టీలకు అతీతంగా ఆయనను అభిమానిస్తుంటారు. అదే తెరాసకు దగ్గర చేసింది. ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్య అనుచర గణంలో ఒకడిని చేసింది. ఆయనకు దగ్గర చేసింది. ఆత్మీయుడిగా మార్చింది. ఎంతో మంది సీనియర్లు వున్నప్పటికీ వద్దిరాజు రవిచంద్ర గొప్పదనం, వ్యక్తిత్వం మూలంగానే ఆయనకు రాజ్యసభ సీటు వరించింది. కాని ఆయన ఏనాడు పదవుల కోసం ఆలోచించలేదు. ఆశించలేదు. పార్టీకోసం చేయాల్సినంత సేవ చేస్తున్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నారు

### నాయకులకు అండగా వుంటున్నారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.

అటు ఖమ్మం, ఇటు వరంగల్ రెండు జిల్లాల్లో ఆయన నాయకులను, కార్యకర్తలను ఆదరించడం అన్నది ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కదిలించింది. మెప్పించింది. పార్టీపై వద్దిరాజుకు వున్న అభిమానం గురించి తెలిసేలా చేసింది. అందుకే వద్దిరాజును రాజ్యసభ వరించింది. ఇదిలా వుంటే పార్టీ పరంగా ఆయనకు జాతీయ స్థాయిలో వున్న పరిచయాలు, సంబంధాలు కూడా ఇప్పుడున్న పరిస్థితుల్లో తెరాసకు ఎంతో అవసరం కూడా. ముఖ్యమంత్రి కేసిఆర్ జాతీయ స్థాయి రాజకీయాల్లో క్రియాశీలం కానున్నారు. వద్దిరాజు రవిచంద్రకు ఆది నుంచి జాతీయ స్థాయి నాయకులతో పెద్దఎత్తున పరిచయాలున్నాయి. వద్దిరాజు వ్యాపారాలు దేశంలో అనేక రాష్ట్రాలలో వున్నాయి. దాంతో ఆయనకు విస్తృతమైన పరిచయాలు కూడా వున్నాయి. కాకపోతే ఆయన ఎక్కడా వాటిని ప్రచారం చేసుకున్న సందర్భం లేదు. లోప్రొఫైల్ మెంట్కెన్ చేయడమే ఆయనకు ఆది నుంచి అలవాటు. కాని ఆయన గురించి తెలిసిన వారికి మాత్రమే వద్దిరాజు జీవన ప్రయాణం తెలుసు.

### గతంలో ఆయన వరంగల్ తూర్పు నుంచి పోటీ చేశారు.

ఎన్నికలకు కేవలం పదిహేను రోజుల ముందు టిక్కెట్టు తెచ్చుకున్నా, నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచారు. అంటే ఆయనకు ప్రజల్లో వున్న అభిమానం ఎంతటిదో ఈ ఒక్క లెక్క చాలు. అటు నాయకుడిగా ప్రజలకు చేరువగా, దాతగా వితరణశీలిగా సామాన్య జనం గుండెల్లో వుంటూ, వ్యాపారవేత్తగా దేశ వ్యాప్తంగా పరిచయాలున్నాయి. దాంతో గత ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ సూచనల మేరకు టిఆర్ఎస్‌లో చేరారు. అప్పటినుంచి ఆయన పార్టీకి తన సేవ చేస్తూ వస్తున్నారు. కాని ఏనాడు తనకు పదవులు కావాలని కోరలేదు. అర్హత వున్న నాయకుడికి పదవులు వచ్చి ఒళ్లో వాలుతాయి. అదే నిజమైంది. వద్దిరాజు లాంటి బలమైన బిసి నేతకు పదవి రావడం అంటే బిసి సామాజిక వర్గానికి ఒక ధ్కెర్యమనే చెప్పాలి. ఆయన ఇప్పటికే కాపు రాష్ట్ర సంఘానికి అధ్యక్షుడుగా వున్నారు. రాష్ట్ర గ్రాన్కెట్ అసోసియేషన్‌కు ప్రెసిడెంటుగా కొనసాగుతున్నారు. పైగా కరీంనగర్‌కు చెందిన మంత్రి గంగులకమలాకర్ సోదరుడికి వద్దిరాజు వియ్యంకుడు. ఆయన వ్యాపారవేత్తగా ఆయనేంటో ఖమ్మం ప్రజలకు తెలుసు. సినిమాల్లో చెప్పినట్లు ఇంట్లో జరిగే పెళ్లి పది తరాలు చెప్పుకునేలా వుండాలన్నది ఎవరైనా కలే కల. కాని ఆ కల అందరికీ తీరదు. కాని వద్దిరాజు తన కుమారుడి పెళ్లి అంగరంగవైభవంగా చేయడం ఖమ్మం ఇంకో పదేళ్లు చెప్పుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. సంతోషాన్ని కూడా అందరితో పంచుకునే సహృదయుడు. అలాంటి నేతకు రాజ్యసభ సభ్యుడు కావడం ఆయన సన్నిహితులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఎంతో సంతోషిస్తున్నారు. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, రాజకీయంగా ఆయన మరిన్ని పదవులు అదిష్టించాలని ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న రవిచంద్ర (రవన్న)కు నేటిధాత్రి శుభాకాక్షలు తెలియజేస్తుంది...

**19 ఏళ్ల వసంతం**

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

బుధవారం 24-01-2024 సంపుటి : 19 సంచిక : 253 పేజీలు : 10 రూ॥ 6.00


## నకిలీ పత్రాలతో పాస్‌పోర్ట్ జారీ కేస్‌లో దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్,నేటిధాత్రి:** నకిలీ పత్రాలతో పాస్‌పోర్ట్ జారీ కేస్‌లో దర్యాప్తు ముమ్మరమైంది. ఈ కేసులో ఇప్పటికే 12 మంది నిందితులను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆరు జిల్లాల్లో పాస్‌పోర్ట్ బ్రోకర్‌ని సీఐడీ అరెస్ట్ చేసింది. కరీంనగర్, హైదరాబాద్ నుంచి ఎక్కువగా పాస్‌పోర్ట్ పొందినట్లు గుర్తించడం జరిగింది. కొందరు విదేశీయులకు సైతం నకిలీ పాస్‌పోర్ట్ ఇప్పించినట్లు అధికారులు గుర్తించారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో కొంత మందికి వీసాలను సైతం నిందితులు జారీ చేశారు. కెనెడా, స్పెయిన్ దేశాల వీసాలు మంజూరు కావడంపై సీఐడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. నకిలీ పాస్‌పోర్ట్‌లు ఇప్పించడంలో కొంతమంది పోలీస్ అధికారుల హస్తమున్నట్టు సమాచారం. పోలీస్ అధికారుల ప్రమేయంపై సీఐడీ అధికారులు ఆరా తీస్తున్నారు. పలువురు పాస్‌పోర్ట్ సిబ్బంది పాత్రపై సైతం అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే 92 మంది నకిలీ పత్రాలతో పాస్‌పోర్ట్ పొందినట్టు అధికారులు గుర్తించారు.

## సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

- 25న హైదరాబాద్‌తో బూత్ లెవల్ మీటింగ్
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఖర్గే



**హైదరాబాద్,నేటిధాత్రి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలు పెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో కార్యకర్తల సమావేశాలు ప్రారంభిం చనుంది. సంస్థాగతంగా కార్యకర్తలను ఉత్తేజపర్చేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా ఆఫీస్ బేరర్ల మీటింగ్‌ల్లో పాల్గొననున్నారు. వీటిలో భాగంగా తొలి సమావేశం తెలంగాణలో జరగనుంది. ఇటీవలే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవర్ మీటింగ్‌లో ఖర్గే పాల్గొం టారు. జనవరి 28వ తేదీన ఉత్తరాఖం డ్, 29న ఒడిస్సా, ఫిబ్రవరి 3న ఢిల్లీ, 4న కేరళ, 10న హిమాచల్ ప్రదేశ్, 11న పంజాబ్, 13న తమిళ నాడు, 15న ఝార్ఖండ్ సమావేశాలు నిర్వహిం చ నున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు కేడర్‌తో ఖర్గే సమావేశమ వుతారని తెలిపారు. వచ్చే ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తారన్నారు. ఇటీవల జనవరి 4వ తేదీన జరిగిన ఓ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ రేయింబవళ్లూ శ్రమించి 2024లో ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. విభేదాలను పక్కన పెట్టాలని, మీడియాలో పార్టీ అంతర్గత విషయాలను ప్రస్తావిం చవద్దని ఆయన శ్రేణులకు సూచించారు.

## అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

### భక్తుల కోసం స్పెషల్ ట్రైన్స్

**హైదరాబాద్,నేటిధాత్రి:** అయోధ్య అందుబాటులోకి రావడంతో ఇప్పుడంతా అక్కడికి వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం ట్రావెల్ ప్లాన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అయోధ్యకు వెయ్యి ప్రత్యేక రైళ్లను వేయడం జరిగింది. బీజేపీ ఆధ్వర్యంలో అయోధ్యకు తెలంగాణ నుంచి రైళ్లు వేశారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 15 వరకూ కేంద్రం అయోధ్యకు రైళ్ళు నడపనుంది.పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా అయోధ్యకు తెలంగాణ భక్తులు వెళ్లనున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 200 మందికి అవకాశం కల్పించారు. అయోధ్యకు వెళ్ళి రావడానికి 5 రోజుల సమయం పడుతోంది. ప్రతి బోగికి ఒక ఇన్‌చార్జి... ప్రతి రైలుకు 20 బోగీలు ఉంటాయి. ఒక్కో ట్రైన్‌లో 14 వందల మందికి అవకాశం కల్పించనున్నారు. సికింద్రాబాద్, కాజీపేట రైల్వేస్టేషన్ల నుంచి ట్రైన్స్ ప్రారంభం కానున్నాయి.

# పన్నుల హేతుబద్ధతతోనే రామరాజ్యం!





రామరాజ్య స్థాపనకు కంకణం కట్టుకున్న ప్రధాని నరేంద్రమోడీ..అందుకు అనుగుణంగా అడుగులు వేయాల్సి ఉంది. మోడీ సమర్థత కారణంగానే అయోధ్య రామమందిర వివాదం సమసింది.దాదాపు 500 ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం దక్కింది. ఈ వివాదంలో ఎందరో అసువులు బాసారు. ఇది రావణకాష్టం లా ఇలాగే ఉంటుందా అన్న భయాలు ఉండేవి. అలాగే మోడీ సమర్థత కారణంగానే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయ్యింది. ఆయన సమర్థత కారణంగానే పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఈ క్రమంలో ఇక సామాన్యుల బతుకులు బాగుపడేలా చర్యలకు పూనుకోవాల్సి ఉంది. ఇవే ఇప్పుడున్న ప్రధాన సవాళ్లుగా గుర్తించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుంటేనే ఈ సమస్యలు అర్థం అవుతాయి. ప్రధానంగా ఆహార ధాన్యాల ధరలను అదుపు చేయడం, పెట్రో ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాల్సి ఉంది. ఎందు కంటే ఏకీకృతపన్ను విధానం గురించి చెబుతున్న మోడీ ఇక్కడ మాత్రం ఇంకా వ్యాట్ అమలు చేయడం సరికాదు. అలాగే జీఎస్టీతో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రధానంగా జిఎస్టీని వ్యాపారులు కట్టే పన్నుగా చూడరాదు. ఇది నేరుగా ప్రజలపై భారం పడుతోంది. దీంతో బంగారం కొనేవాళ్లకు, ఇళ్లు కొందామను కున్న వారికి, ఇన్సూరెన్స్ తీసుకుంటున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతు న్నారు. మోయలేనంతగా పన్నుల భారం ప్రజల నడ్డి విరుస్తోంది. ఇన్‌కమ్ టాక్స్ కూడా వెసలుబాటు చూడాలి. నెలకు లక్షా 70 వేల కోట్ల ఆదాయం జిఎస్టీ ద్వారా వస్తుందని అనుకోవడం సరికాదు. హేతు బద్ధీకరణ చేస్తే 2 లక్షల కోట్లు కూడా రాబట్టవచ్చు. ఈ క్రమంలో ఎన్నికలకు వెళుతున్న వేళ సామాన్యుల గుండె చప్పుడు వినాలి. సామాన్యుల మన్‌కీ బాత్ వింటేనే సమస్యలు తెలుస్తాయి. ఢిల్లీలో అధికారులతో కూర్చుంటే సమస్యలు అర్థం కావు. జిఎస్టీ గురించి చర్చ పెట్టాలి. మరో వారం రోజుల్లో పార్లమెంట్ ముందుకు బడ్జెట్ ప్రతిపాదనలు రానున్నాయి. ఎన్నికల ముందు ఓటాన్ అకౌంట్‌కు వెళతారు. ఇప్పటికే ఏ రంగానికి ఎంత కేటాయింపులో నిర్ణయించి ఉంటారు. అయితే ఎన్నికల కు ముందు అన్న ధోరణి చాలాకాలంగా నడుస్తోంది. అలా కాకుండా దేశంలో ప్రజలు తమ బతుకులు తాము బతికేలా చూడాల్సిన అవసరం ఉంది. పెట్రో, గ్యాస్, ఇంటి కొనుగోళ్లు, ఉద్యోగాలకు అవసరమైన అవకాశాలు రావాలి. కేంద్రంలో ఉన్న బిజెపి కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు కావచ్చు... ప్రజలను దృష్టిలో పెట్టుకుని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. ఉన్న దాంట్లో సర్దుకుని బతుకుదామనుకున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుగుతోంది. భవిష్యత్తు మీద, దేశ ప్రజల మీద ఆలోచనలు లేని ప్రభుత్వాలు ప్రజల మీద స్వారీ చేస్తున్నాయి. కరోనాతో పూర్తిగా దివాళా తీసిన ప్రజలపై ధరలతో దాడులు చేస్తున్నారు. వారి నడ్డివిరిగి లేవలేని విధంగా మోదుతున్నారు. అధికార దండం ఉందికదా అన్న రీతిలో పాలకుల తీరు ఉంది. సామాన్యుడు బతకడమెలా అన్నది ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. ఏం చేస్తే బాగుపడతారు..ఎలా చేస్తే ఉపాధి దొరుకుతుంది..ఏ పథకాల వల్ల నిరుద్యోగం పోతుంది.. ఏం చేస్తే రైతులు బతుకుతారు.. నిరుద్యోగు లకు ఉపాధి లేదా ..ఉద్యోగం కల్పించడం ఎలా అన్నఆలోచనలను పాలకులు విస్మరించారు. తాము చేసేదే గొప్ప అన్న రీతిలో పాలకలు ముందుకు సాగుతున్నారు. దేశంలో ఇంధన ధరలు చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలవుతున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా కేంద్రం సామాన్యుల గురించి మాట్లాడడం లేదు. చాయ్‌వాలానని ఘనంగా చెప్పు కుంటున్న ప్రధాని మోడీ గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా..రెండు సార్లు ప్రధానమంత్రిగా వెలుగొందుతున్నా.. సామాన్యుల నాడి పట్టడంలో

విఫలమయ్యారు. అయోధ్య ప్రారంభోత్సవంలో రామరాజ్యం గురించి ప్రస్తావించారు కనుక..ఇప్పటికైనా ప్రజల మన్‌కీ బాత్ అర్థం చేసుకోవాలి. జిఎస్టీ పేరుతో లక్షల కోట్లు వసూలు చేయడం పరమావధిగా బిజెపి ప్రభుత్వం సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలతో ఓరకంగా చెప్పాలంటే సర్కార్ వ్యాపారం చేస్తుందనే చెప్పాలి. ఇబ్బడిముబ్బడిగా పన్నులు పెంచుతూ దానిని ప్రజలకు అందకుండా చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే సరుకు రవాణా భారం పెరిగి వివిధ రకాల వస్తువులపైనా ధరల మోత మోగుతుందన్న ఆలోచన చేయడం లేదు. పెట్రోల్ అన్నది సామాన్యుని వస్తువు. కార్లు, టూ వీలర్లు ఇప్పుడు సామాన్యుల కోసం మాత్రమే అని గుర్తించాలి. రవాణా కోసం వారు వీటిని ఉపయోగించక తప్పడం లేదు. మనదేశంలో సరైన ప్రజారవాణా లేకపోవడం వల్ల సామాన్యులు సైతం టూ వీలర్లను, కార్లను ఉపయోగిస్తున్నారు. ఇంధన ధరలు మండిపోతుండటంతో వినియోగ దారులపై భారాన్ని తగ్గించేం దుకు సుంకాన్ని తగ్గించాల్సి కేంద్రం,రాష్ట్రాలు దాని గురించి ఆలోచించడం లేదు. ఇప్పటికే ధరలమోత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య దేశంలో వంటగ్యాస్ భారం కూడా సామాన్యులపై పడింది. భారత్‌ను ఏళ్లుగా నిరుద్యోగ సమస్య వెంటాడుతోంది. ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. తక్షణమే ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నా.. వాటిని విస్మరించారు. ఇందుకోసం మౌలిక సదుపాయాల కల్పన, తయారీ రంగం, రియల్ ఎస్టేట్ రంగాలకు కేంద్రం విరివిగా ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలి. అందుకు బడ్జెట్ సమావేశాల్లో ప్రణాళిక సాగాలి. బడ్జెట్ ద్వారా ప్రజల కష్టాలకు చెక్ పడాలి. ఉన్న ఆదాయవనరులను పేదలకు ఉపయోగపడేలా, సామాన్యులకు ఊరడింపు కలిగేలా చర్చలు చేయాలి. బడ్జెట్ అన్నది ఏటా జరిగే ఓ తంతుగా మారరాదు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని ముందుకు సాగాలి. ఎన్నికలు వస్తున్న తరుణంలో మోడీ ప్రభుత్వం మరోమారు ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నది. ప్రజలంతా నిస్సత్తువగా ఆశగా చూస్తున్న వేళ బడ్జెట్‌పై ఆశలు కలిగించాలి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక వ్యవస్థ ఉత్తేజానికి చర్యలు చేపడుతూనే దీర్ఘకాలంగా ఉన్న నిరుద్యోగం, ఆరోగ్య సంరక్షణ వంటి వాటిపై దృష్టి సారించాల్సి ఉంది.



# ఉమ్మడి నల్లగొండలో రాజకీయ కాక

### వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యం
### అధికార, విపక్ష పార్టీల మధ్య విమర్శల యుద్ధం




హైదరాబాద్,నేటిధాత్రి:
ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో 11 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండు పార్లమెంట్ స్థానాలను తిరిగి నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ దూకుడు పెంచింది. కంచుకోటగా ఉన్న ఉమ్మడి జిల్లాలో అధికార కాంగ్రెస్ సంస్థాగతంగా బలంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో టిక్కెట్ దక్కించుకుంటే గెలుపు ఖాయమనే అంచనాలో ఆశావాహులు ఉన్నారు. ఈ క్రమంలో పార్లమెంటు ఎన్నికలకు ముందే ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా మంత్రులు, మాజీ మంత్రి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు. దీనికి ప్రతిగా మంత్రి కోమటిరెడ్డి విమర్శల దాడి చేయడంతో ఉ మ్మడి జిల్లాలో రాజకీయం వేడెక్కింది. శాసనసభ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయాలని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీలో చాలామంది ఆశావాహులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పార్టీ అధిష్టానం పార్లమెంట్ ఎన్నికలపై తీవ్ర కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్?లో రెండు స్థానాలకు ఇద్దరు మంత్రులు ఇన్ చార్జులుగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలో దెబ్బతిన్న బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి జిల్లాలోని పన్నెండు స్థానాల్లో11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్మేల్ గెలువడం, ఒక్క సూర్యాపేటలోనే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గెలుపొందారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసే దిశలో ప్రభుత్వంపై విమర్శల దాడిని పెంచారు. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల్లో ఏదో ఒక స్థానంలో అయినా విజయం సాధించాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది. నల్గొండ పార్లమెంటుకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఇన్చార్జిగా వ్యవహరించే అవకాశం ఉంది. మరోవైపు ఇప్పటి వరకు నల్గొండ స్థానంలో బీఆర్ఎస్?కు విజయం దక్కలేదు. దీంతో తాజాగా హైదరాబాద్‌లో జరిగిన పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ముఖ్యకార్యకర్తలు, నాయకులకు పార్టీ అధిష్టానం.. ఎన్నికలపై పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్లాలని, గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి మరింత ఉధృతంగా వెళ్లాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఉ మ్మడి నల్లగొండ జిల్లాలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. మరో రెండు నెలల్లో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా విమర్శలు, ప్రతి విమర్శలు తారాస్థాయి చేరుకున్నాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ అప్పట్లో మంత్రిగా పని చేసిన జగదీశ్ రెడ్డిపై నల్గొండ, భువనగిరి ఎంపీలుగా ఉన్న ఉత్తమ్, కోమటిరెడ్డిలు తీవ్రంగా విమర్శించేవారు. గతంలోనూ పలుమార్లు జడ్పీ సమావేశంలో మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. రెండేళ్ల క్రితం వానాకాలం పంటల సాగు సమీక్ష సమావేశంలోనూ ఉత్తమ్, జగదీశ్ రెడ్డిమధ్య మాటల యుద్ధం నడిచింది. ఇటీవల ఎన్నికల ప్రచారం పలు సందర్భాల్లో తమకు ఉమ్మడి జిల్లాలో జగదీశ్ రెడ్డియే ప్రధాన రాజకీయ ప్రత్యర్థి అని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత విమర్శల పరంపర ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లలో భారీ అవినీతి జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని చెబుతున్నారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డికి వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం తర్వాత అరెస్టు అయ్యే రెండో వ్యక్తి జగదీశ్ రెడ్డి అని కోమటిరెడ్డి ÷ర్ అయ్యారు. తాము అనుకుంటే నెల రోజుల్లోనే బీఆర్ఎస్?ను 39 ముక్కలు చేస్తాం. కానీ మాకు అలాంటి సంస్కృతి లేదంటూ విమర్శల దాడిని పెంచారు. మాజీ మంత్రి కేటీఆర్, జగదీష్ రెడ్డిలు ఆహంకారం తగ్గించుకుంటే మంచిదని కోమటిరెడ్డి హితవు పలికారు. బీఆర్ఎస్?ను ముక్కలు చేయడం కోమటిరెడ్డి తాతతరం కూడా కాదని, వాళ్ల పాత బాస్ వైఎస్..ప్రస్తుత బాస్ చంద్రబాబు ఇద్దరు కలిసి కూడా బీఆర్ఎస్?ను ఏం చేయలేకపోయారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రతి విమర్శ చేశారు. కోమటి రెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడుతారో ఎవరికీ తెలియదని జగదీశ్ రెడ్డి విమర్శించారు. దీంతో అధికార ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి.



## వచ్చే నెలనుంచే ఉచిత విద్యుత్

- 200 యూనిట్ల వరకు అమలు చేస్తాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కరెంట్ బిల్లులపై రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు హామీ అమలు చేస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రెండు వందల యూనిట్లలోపు కరెంట్ బిల్లు వచ్చే వారికి ఫిబ్రవరి నెల నుంచి ఉచిత్ విద్యుత్ హామీ అమలులోకి వస్తుందని వెల్లడించారు. నగరంలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మంగళవారం సమావేశమైంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు సభ్యులు శ్రీధర్ బాబు, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీల అమలుపై చర్చించిన కమిటీ.. ఉచిత విద్యుత్ అమలుపై కీలక నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హామీల అమలుపై గాంధీ భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తామన్నారు. ఇప్పటికే రెండు హామీలను అమలు చేశామని పేర్కొన్నారు. హామీల అమలుపై ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి. గత ప్రభుత్వం కారణంగా లాభాల్లో ఉన్న రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. లక్ష కోట్లను కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట నీళ్లపాలు చేశారని విమర్శించారు. ఒకవేళ సాధ్యమైనంత త్వరగా ఉచిత్ విద్యుత్ పై ప్రకటన చేయకపోతే, రాష్ట్రం నుంచి కరెంట్ బిల్లులను ఢిల్లీలోని సోనియా గాంధీ ఇంటికి పంపించే ఉద్యమాన్ని చేపడతామని కేటీఆర్ ట్వీట్లు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి నెల నుంచి రెండు వందల యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటన చేసింది.

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
24-01-2024 బుధవారం

## మాజీ ఎంపీ మల్లు రవిని కలిసిన అఖిలపక్షం నేతలు



**వనపర్తి, నేటిధాత్రి :**
నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పీసీసీ ఉపాధ్యక్షులు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా క్యాబినెట్ హోదా లభించినందుకు హైదరాబాదులో జూబ్లీహిల్స్‌లో ఎంపీ క్వార్టర్స్‌లో డాక్టర్ మల్లు రవిని జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించారు వనపర్తి రాజకీయాలపై డాక్టర్ మల్లు రవితో అఖిలపక్షం నేతలు చర్చించారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ శ్రీనివాసులు సాగర్ రాములు చందు ఉన్నారు.

## కురుమ యువత అన్ని రంగాల్లో సత్తా చాటాలి

- కురుమ యువజన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- సిద్ధిలింగం, బీరప్పల పిలుపు



**జనగాం జిల్లా, నేటిధాత్రి:** జనగాం జిల్లా వడ్లకొండ గ్రామంలో కురుమ యువజన సంఘం నూతన క్యాలెండర్ ను జనగాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు బాల్దే. సిద్దిలింఘం మరియు భాజాపా జిల్లా నాయకులు చార్టెడ్ అకౌంటెంట్ బేజాడి.బీరప్పలు ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కురుమ యువజన సంఘం అధ్యక్షుడు మోటే.రాజు అధ్యక్ష తనలి జరిగిన సమావే శంలో లిబాల్దె సిద్దిలింఘం బేజాడి బీరప్పలు మాట్లాడుతూ కురుమలు నీతికి,నిజాయితీకి మారు పేరు అని,మాట అంటే తప్పరని కొనియాడారు. అదేవిధంగా కురుమలు ఇప్పుడు ఇప్పుడే ఎదుగుతున్నారు అని,అదేవిధంగా కురుమలు రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధిలోకి రావాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద కుర్మ మోటే.ఎల్లయ్య ,కురుమ సంఘం అధ్యక్షులు గొరిగే.యుగేందర్ కురుమ లియువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుత్తి కుషాకర్ గౌరవ అధ్యక్షులు గోరిగే రమేష్,మోటే.సత్యం ఉపాధ్యక్షులు బోడ.సత్తయ్య, కర్రే.రమేష్, సహాయ కార్యదర్శి కాసర్ల. అశోక్,కోశాధికారి జూకంటి.రాజు, కార్యవర్గం సభ్యులు గోరిగే మహేష్, జూకంటి.మల్లేష్ కేమిడి.రవి,చిన్నం.శివ, రాసకొండ. ఎల్లేష్, మరియు కులస్తులు బోడ.శ్రీను,నర్సయ్య రాచకొండ.శ్రీను, కర్రే.శ్రవణ్, మోటే.సిద్దులు,రవి, బైరయ్య, సంపత్ మరియు 150 మంది యువకులు కులస్తులు పాల్గొన్నారు.

## గంగుల మల్లయ్యకి ఘన నివాళులు

**కరీంనగర్, నేటిధాత్రి:**



మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తండ్రి స్వర్గీయ మల్లయ్య ప్రథమ వర్ధంతి (మొదటి సంవత్సరీకం) మంగళవారం జరిగింది. కరీంనగర్ క్రిస్టియన్ కాలనీ సమీపాన ఉన్న గంగుల వారి నివాస ప్రాంగణంలో జరిగిన ఈ కార్యానికి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లయ్య చిత్రపటానికి సమీప బంధువులు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు



రవిచంద్ర, వారి అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్, తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, బావ శీలం సత్యనారాయణలు తమ కుటుంబ సభ్యులతో కలిసి పూలుజల్లి ఘనంగా నివాళులర్పిం చారు.వద్దిరాజు సోదరులు మల్లయ్య కుమారులు గంగుల సుధాకర్,గంగుల వెంకన్న, గంగుల కమలాకర్,వారి కుటుంబ సభ్యులు గంగుల అశోక్, గంగుల సందీప్ తదితరులను పరామర్శించి,దివం గత మల్లయ్య గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. వారంతా మల్లయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## అర్చక సంఘం జిల్లా కార్యదర్శిగా కందాలై వెంకట రమణా చార్యులు ఎంపిక

**చందుర్తి, నేటిధాత్రి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా అర్చక సంఘం జిల్లా కార్యదర్శిగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులుగా పనిచేస్తున్న కందాలై వెంకట రమణా చార్యులును జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ... అర్చక సమస్యలు ఏవి ఉన్న రాష్ట్ర అర్చక సంఘం దృష్టికి విషయాన్ని తెలియజేసి సాధ్యమైనంత వరకు సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అర్చక సంఘం ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మన అర్చక సంఘం మరింత ముందుకు తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## శుభాకాంక్షలు తెలియజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా నియమితులైన మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీని ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,వజ్రేష్ యాదవ్, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## పొత్కపల్లిలో మహా అన్నదాన కార్యక్రమం

**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిదాత్రి:**



అఖండ భారతావని ఎదురుచూస్తు న్న అద్భుత ఘట్టం ఎన్నో ఉద్రిక్తత లు,ఘర్షణల మధ్య 500 ఏళ్ల నాటి నిరీక్షణ ఫలించి ఉత్తరప్రదేశ్లోని అ యోధ్య శ్రీరామ జన్మభూమి భవ్య మందిరం నిర్మాణ కల నెరవేరిన వేళ సోమవారం నాడు శ్రీ బాల రాముని విగ్రహ పునః ప్రాణ ప్రతిష్ట కార్యక్ర మాన్ని పురస్కరించుకొని..ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో శ్రీ రాజ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో రామ నామస్మరణ తో భజన కార్యక్రమం తదుపరి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనం తరం ద్విచక్ర వాహనాలతో జై శ్రీ రాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతి హిందూ పండుగల్లాగా ఇంటిని,దేవా లయా లను పరిశుభ్రంగా చేసుకుని గుమ్మాలను మామిడి తోరణాలతో అలంకరించారు.వాకిట్లో జైశ్రీరామ్ నినాదాలు రాసి అయోధ్య రామ మందిర నిర్మాణ ముగ్గులు వేసి రంగురంగులతో అలంకరించారు.ప్రతి హిందువు సాయంత్రం వేళ ఇంటి ముంగిట్లో 5 రామజ్యోతిలు వెలిగించి ఆ స్వామిని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ ఆశయాలను కొనసాగిద్దాం

- నేతాజీ జయంతిని దేశ్ ప్రేమ్ దివాస్‌గా ప్రకటించాలి
- చేర్యాలలో ఘనంగా ఏఐఎస్బి వ్యవస్థాపకులు నేతాజీ జయంతి వేడుకలు
- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కా...

**చేర్యాల, నేటిధాత్రి:**



చేర్యాల మండల కేంద్రంలోని నేతాజీ శుభాష్ చంద్ర బోస్ 126వ జయంతిని పురస్కరించుకొని ఏఐఎస్బి మండల అధ్యక్షులు ఆత్మకూరి హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుల్లని వేణు పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుల్లని వేణు మాట్లాడుతూ..... 1897 జనవరి 23, ఒడిస్సా రాష్ట్రంలోని కటక్ పట్టణంలో జానకీనాథ్ బోస్, ప్రభావతి దేవి దంపతులకు జన్మించాడని అన్నారు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావిం చి ఆ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ మరియు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ అనే రాజకీయ వామ పక్ష పార్టీలను స్థాపించి, ఉద్యమమే ఊపిరిగా స్వాతంత్ర్యం కోసం పనిచేశాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడిన వ్యక్తి నేతాజీ అని, 1939లో రెండవ ప్రపంచ యుద్ధంలో ఆంగ్లే యులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవ కాశంగా బోసు భావించి, యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించి, జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి,జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ పౌజ్ ప్రభుత్వా న్ని సింగపూర్లో ఏర్పరచి ఆంగ్లేయులపై విరుచుకుపడ్డాడని, అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైం దని, 1945 ఆగస్టు 18లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరిణించాడనే అనుమానాలు మాత్రమే వున్నాయని, వర్ధంతులు లేని ఏకైక వ్యక్తి శుభాష్ చంద్ర బోస్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, కార్తీక్, రాకేష్, భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యూత్ అధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**ఎండపల్లి (జగిత్యాల), నేటిధాత్రి:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని ఎండపల్లి ప్రాథమిక పాఠశాల నందు స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది,అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో,అధ్యక్షుడు డాక్టర్ నగేష్,ఉపాధ్యక్షుడు తిరుపతి రాజేందర్ కిరణ్,రవి సంతోష్ ,ప్రశాంత్,కిరణ్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్థులు తదితరులు ఈ వేడుకలో పాల్గొనడం జరిగింది.

## ప్రజలను చైతన్య పరచడంలో ముందుంటున్న "నేటిధాత్రి" దినపత్రిక

**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**



నేటిధాత్రి దినపత్రిక ప్రజలను చైతన్య పరచడంలో ముందు వరుసలో ఉంటుందని జమ్మికుంట టౌన్ సిఐ బర్పటి రమేష్ అన్నారు. " నేటిధాత్రి " దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2024 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా " నేటిధాత్రి " దినపత్రిక నిజాలను నిర్భయంగా ప్రచురించడంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రజలను చైతన్య పరిచేందుకు పత్రికలు అనునిత్యం పని చేస్తుంటాయని అన్నారు. ప్రజలను చైతన్య పరచడంలో ముందుంటున్న " నేటిధాత్రి " దినపత్రిక యాజమాన్యాన్ని, రిపోర్టర్ల బృందాన్ని అభినందించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే పత్రికలు ప్రజలను చైతన్యవంతం చేయడంలో పోటీతత్వం కలిగి ఉండాలని అన్నారు. ప్రజా సమస్యలను తమ పత్రిక ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్న " నేటిధాత్రి " దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేటిధాత్రి రిపోర్టర్ ప్రకాష్, మన తెలంగాణ రిపోర్టర్ రాచపల్లి రాజేందర్, ప్రజాపక్షం రిపోర్టర్ నజీరొద్దీన్, 99టివి రిపోర్టర్ నేదురి సమ్మయ్య, ఏక్ దం న్యూస్ రిపోర్టర్ మహ్మద్ రఫిక్ పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్



**లక్షెటిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:**
చంద్రబోస్ జయంతి వేడుకలు పట్టణంలోని కళాశాల గ్రౌండ్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు వాకర్స్ క్లబ్ వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తహసిల్దార్ జిల్లా సత్తయ్య మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఆజాద్ హిందూ ఫౌజ్ ఆర్మీ ని తయారుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం చేశారని, యువత అందరూ నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొప్పు సతీష్ మాట్లాడుతూ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అని నినదించిన స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి యాదిలో.జీవితం అంటే సంఘర్షణ పోరాటమే యోధుడి లక్షణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ నెంబర్ స్వామి, తిరుపతి మల్లేష్ లక్ష్మణ్ ,శీను తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఉప్పల్, నేటిధాత్రి:**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా డివిజన్ మరియు నాచారం డివిజన్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో



సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం వెలకట్టలేనిదని, అప్పటి పాలకులు ఎన్నిసార్లు అతనిని లొంగతీసుకోవాలని చూసిన ఎక్కడా లొంగకుండా బెదరకుండా రాజీలేని పోరాటం చేశారని అలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**చందుర్తి, నేటిధాత్రి:**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి, ప్రతిభ విద్యాలయం, కిష్టంపేటలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో నేతాజీ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలి పోయిందని అన్యాయాలను ఆక్రమాలను ఎదిరించి పరక్రమాలను ఎదిరించుటకు రాజా ది గ్రేట్ చేసి బ్రిటిష్ వారి గుండెల్లో మనకు పుట్టించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, కొడగంటి గంగాధర్ వివేకనంద సేవా సమితి సభ్యులు లోకోజు సతీష్ కుమార్, పంచెర్పుల దివ్యసాగర్, చందనపు శ్రీనివాస్, ఏంజాల నరేష్, లింగంపల్లి మధుసూదన్, పోతురాజు మధు తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్.**

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
కెపిహెచ్బి ఐదవ ఫేస్ జనసే న పార్టీ ఆఫీస్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో పాల్గొ న్న కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్.నేతాజీ పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయో ధుల్లో ముఖ్యంగా చెప్పుకునే పేరు ల్లో సుబాష్ చంద్రబోస్ ఒక రని దేశా న్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు,పోరాటాలు కూడా చేయాలి అంటూ గాంధీకి వ్యతిరేకంగా పోరుబాట పట్టి మి స్టరీగా చనిపోయిన నేతాజీ పుట్టి నరోజు ఈ రోజు అని



అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియో జకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,అన్నపురెడ్డి వెంకట స్వామి,పసుపులేటి ప్రసాద్,సు బ్బు,సురేష్ ,సమ్మెట నరేంద్ర,మ ధు ,కిరణ్,శేఖర,హర్ష, శ్రీనివాస్ రావు,నాగయ్య,వీర మహిళ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఐడియల్ చెరువు పరిశీలన



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం ఐడియల్ చెరువు వద్ద అధికారులతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇందులో ప్రధానంగా నాళ అభివృద్ధి కొరకు ఇక్కడున్న ప్రాంత వాసులకు ము ఖ్యంగా స్వాన్లేక్ అపార్ట్మెంట్ వా సులు ఇతర బస్తి వాసులకు ఇబ్బం ది కలగకుండా తగిన చర్యలు తీసు కుంటూ నాలాను అభివృద్ధి చేయాలని పలు సూచనలు చేశారు ...ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట ప్రణాళికలుతో ముందుకు వెళ్లాలని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టే వారికి నాళాల కొరకు తగిన సూ చనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్బాబురావు. అధికారులు ఇరిగేషన్ ఈఈ నారాయణ.. టౌన్ ప్లానింగ్ అధికారి ఉమాదేవి. ఈఈ సత్యనారాయణ. డిఈ ఆనంద్. హెచ్ఎండబ్ల్యూఎస్ రెవిన్యూ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ పోస్ట్ ఆఫీస్ గాంధీచౌక్ నుండి తరలించవద్దు

**వనపర్త, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్‌లో ప్రజల సౌకర్యార్థం 1969 నుండి సబ్ పోస్ట్ ఆఫీస్ ఉన్నదని అక్కడినుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలించవద్దని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాషా సబ్ పోస్ట్ ఆఫీస్ ఐపీఓ లక్ష్మీనరసింహను కలిశారు వృద్ధులకు వ్యాపారస్తులకు అక్కడి ప్రజలకు పోస్టల్ సేవలు అందుతున్నాయని అక్కడ నుంచి సబ్ పోస్ట్ ఆఫీస్ తరలిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆయన తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఐపీఓ లక్ష్మీ నరసింహ తో మాట్లాడి గాంధీ చౌక్‌లో సబ్ పోస్ట్ ఆఫీస్ ఉండే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఖాదర్ తెలిపారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
23-01-2024 బుధవారం



# సూర్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పరకాల, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన బోగి వెంకటమ్మ వయస్సు 70 సంవత్సరాలు అనారోగ్యం కారణంగా నిన్నటి రోజున మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజా పక్షపాతి నాయకుడు సూర్య హాస్పిటల్ గజ్జి సురేష్,సూర్య ట్రస్టు చైర్మన్ గజ్జి విష్ణు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో



పార్టీ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాలరాజ్ రజక

**హసన్పర్తి, నేటిధాత్రి:**
ఆదివారం జరిగిన అఖిల భారత రజక సంఘంలో జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా హనుమకొండ జిల్లా నూతన అధ్యక్షుడిగా పోలేపల్లి బాలరాజు రజక గారిని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలపల్లి బాలరాజ్ రజక మాట్లాడుతూ జిల్లాలో రజక సమస్యల నిత్యం పోరాడుతూ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు మరి యు జాతీయ



అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్, రాకేష్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యం

➤పార్టీ బలోపేతమే లక్ష్యం, అందరి సూచనలతో ముందుకెళ్తా
➤వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్
➤ధర్మారం పార్టీ ఆఫీసులో బాధ్యతలు స్వీకరించిన రవికుమార్

**వరంగల్, నేటిధాత్రి:**
వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవికి నూతనంగా ఎన్నికైన ఘంట రవి కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు. పార్టీ బలోపేతం కోసం సమష్టిగా పని చేద్దామని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తో పాటు అన్ని ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించు కోవడమే లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ధర్మారంలోని పార్టీ జిల్లా ఆఫీసులో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించేందుకు వెళ్లే ముందు గంట రవికుమార్ తన తల్లి దీవెనలు తీసుకున్నారు. గంట రవికుమార్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే లక్ష్యమన్నారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉత్సాహంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి



బండి సంజయ్, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు కె. లక్ష్మణ్, బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలని తెలిపారు. కష్టపడి పనిచేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని అనడానికి తన నియామకమే నిదర్శనం అన్నారు. జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కోసం కృషి చేస్తానని రవికుమార్ పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దేశం ప్రధాని మోది పాలనను కోరుకుంటున్నారన్నారు.

## దేశభక్తి, జాతీయతకు మారుపేరు భారతీయ జనతా పార్టీ..

500 సంవత్సరాల కలను నేడు భారతీయ జనతా పార్టీ నాయకుడు ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఎజెండాలో పొందుపరిచిన రామ మందిరాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించిన పార్టీకి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యత తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భారతీయ జనతా పార్టీ ఇచ్చిన వరంగా భావిస్తాను అని అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి నుంచి నేటి నరేంద్రుడు నరేంద్రమోడీ వరకు మనకు మార్గదర్శనం చేస్తూ వస్తున్నారు. పార్లమెంటులో 290 సీట్లతో రాజ్యసభలో 94 సీట్లతో



దేశవ్యాప్తంగా 1361 శాసనసభ్యులు ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. పార్టీ ఇచ్చిన జిల్లా అధ్యక్షుడి బాధ్యత వరంగల్ జిల్లా వ్యాప్తంగా పర్యటించి ఈ వరంగల్ జిల్లాలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తోపాటు అన్ని ఎన్నికల్లో విజయం కోసం పూర్తి సమయం కేటాయించి పనిచేస్తాను. అందరం కలిసి పని చేద్దాం పార్లమెంట్ ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో విజయ దుందుభి మోగిద్దాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా పదాధికారులు, మండల మరియు డివిజన్ నాయకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**వరంగల్, నేటిధాత్రి:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలో ఏ. ఐ.ఎస్.బి అధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి వరంగల్ జిల్లా నాయకులు ఫర్కాన్,అఖిల్లు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం ఉద్యమంలో నేతాజీ ప్రధాన పాత్ర పోషించి బ్రిటీష్. పాలకులను తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహా నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వారు కొనియాడారు,అలాంటి మహా నాయకుడి జయంతి వేడుకలను రాష్ట్ర



ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరం అని వారు అవేదన వ్యక్తం చేశారు,నేతాజీ జయంతి నీ దేష్ ప్రేమ్ దివాస్ గా ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అదేవిధంగా నగర ప్రధాన కోడలిలో నేతాజీ విగ్రహం ప్రతిష్టాపనకి స్థలం కేటాయించాలని వారు జిల్లా మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ , కొండా మురలీధర్ రావు గార్లకు వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యాసిన్, రక్షిత్, నవీన్, సోహెల్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో ఉద్యమకారుడు పృథ్వీరాజ్‌కి స్థానం కల్పించాలి

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ స్వేరో

**హన్మకొండ, నేటిధాత్రి:**
స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ సంగంరెడ్డి పృధ్వీరాజ్ యాదవ్‌కి చట్టసభల్లో స్థానం కల్పించాలని ఈరోజు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపం చేస్తూ తను చేసిన ఉద్యమాలను గుర్తు చేస్తూ ఆంధ్ర పాలకులకు వ్యతిరేకంగా విద్యార్థి దశలో రబ్బర్ బుల్లెట్లకు లెక్కచేయకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం విద్యార్థి దశలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్‌కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో స్థానం కల్పించాలని మరి



యు ఆ రోజులలో తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు కుటుంబానికి 1000 రూపాయల చొప్పున ఇచ్చినటువంటి ఘనత డాక్టర్ సంఘం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్‌ది కావున ప్రభుత్వం ఈ అన్నిటిని దృష్టిలో పెట్టుకొని చట్టసభల్లో స్థానం కల్పించాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు సాయి ప్రదీప్ సుఖేష్ హరీష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళను కులం పేరుతో దూషిస్తూ కొట్టిన సీఐ

➤సీఐ రమేష్ చంద్రను సస్పెండ్ చేయాలి.
➤సీఐపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
➤లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్.

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
వరంగల్ జన్వాక ప్రాంతంలో బతుకుదెరువు కోసం వచ్చి నివసిస్తున్న గిరిజన మహిళ తేజావత్ బుజ్జి మెయిన్ రోడ్డు నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో ఎక్స్చేంజ్ శాఖ సీఐ రమేష్ చంద్ర ఇద్దరు కానిస్టేబుల్ సీఐ వెహికల్ ప్రైవేట్ డ్రైవర్ మహేందర్ కలిసి నడిరోడ్డు మీద నానా బూతులు తిడుతూ విచక్షణ రహితంగా కొట్టడం జరిగింది ఎవరు మీరు నన్ను ఎందుకు కొడుతున్నారు అని పలు మార్లు విన్నవించినప్పుడు లంబడి దాన మేము ఎవరో నీకు





తెలియదా మాకు 30 వేల రూపాయలు ఇస్తావా ఇయ్యవా అని రోడ్డు పక్క న కింద పడేసి ఇష్టం వచ్చినట్టు కొట్టడం జరిగింది. కొట్టి వెహికల్ వేసుకొని పోయే క్రమంలో ఒక కానిస్టేబుల్ కాలనీ గట్టిగా పట్టుకోవడంతో వాళ్ల సెల్ నెంబర్ బుజ్జి అనే బాధితురాలి సెల్లో ఫీడ్ చేసి మాకు పొద్దున ఫోన్ చేసి 30 వేల రూపాయలు పంపించాలని డిమాండ్ చేయడం జరిగింది. బుజ్జి అనే మహిళపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసిన సీఐ రమేష్ చంద్రను అతని తో పాటు ఉన్న ముగ్గురు వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వరంగల్ నగర అధ్యక్షులు భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, మోహన్ నాయక్ ,రంజిత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో బంగారు,వెండి పథకాలు సాధించిన బండారి శాన్వి మోహన్

➤హనుమకొండ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండారి సంతోష్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారు రాష్ట్రస్థాయి కేలో ఇండియా కిక్ బాక్సింగ్ 2024 పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు గాను తెలంగాణ రాష్ట్రం నుంచి 800 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు హన్మకొండ జిల్లా నుంచి హనుమకొండ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విద్యార్థిని బండారి సాన్వి మోహన్‌కి 36 కేజీలు పాయింట్ విభాగంలో బంగారు పతకం



మరియు లైట్ కాంటాక్ట్ ఫైట్ విభాగంలో వెండి పతకం సాధించడం జరిగింది. ఈ క్రీడాకారిని తెలంగాణ వాక్కు కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ శ్రీ రామాంజనేయులు సెక్రటరీ ఎం మహిపాల్ ట్రెసరర్ పి శ్రీనివాస్ మరియు హనుమకొండ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ బండారి సంతోష్ సెక్రెటరీ ఎస్ తిరుపతి, కిక్ బాక్సింగ్ అకాడమీ కోర్సులు సిహెచ్ సుప్రియ, దినేష్, తేజ, గణేష్ దేవదాస్, వైష్ణవి, రణదీప్ వెంకటేష్ కరుణాకర్‌లు అభినందించారు.

# ఈ నెల 27 నుండి ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె

నర్సంపేట డిపో అద్దె బస్సు డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ

**నర్సంపేట, నేటిధాత్రి :**
యజమానులు ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల జీతాలు పెంచకుంటే ఈనెల 27 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్టు నర్సంపే ట డిపో అద్దె బస్సు డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వరికెల మురళీకృష్ణ మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నర్సంపేట డిపో అద్దె బస్సు డ్రైవర్ల సంఘం అధ్వ ర్యంలో డిపో మేనేజర్ గారి కార్యాల యంలో సూపరింటెండెంట్ వెంకట దాస్ రెడ్డికి వారు సమ్మె నోటీసు ఇచ్చా రు. ఈ సందర్భంగా అధ్యక్షులు ముర ళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల జీతాల పెంపుదల ఉంటుందని, అది గత నెల డిసెంబర్ 31 వరకు గడువు ముగిసిందని ఆయన అన్నారు. నర్సంపేట డిపోలో మొత్తం ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ లు కలిపి 40 అద్దె బస్సులు ఉన్నాయని, దాని మీద అద్దె బస్సు డ్రైవర్లు 75 మంది దాకా పని చేయడం జరుగుతుందని ఆయన



అన్నారు. ప్రస్తుతం ఆర్డినరీ అద్దె బస్సు డ్రైవర్లకు యజమానులు రూ. 13,500 రూపాయలు చెల్లిస్తుండగా దాన్ని 22 వేల వరకు పెంపుదల చేయాలని ఆయన అన్నారు. అదే విధంగా ఎక్స్ ప్రెస్ డ్రైవర్లకు ప్రస్తుతం రూ. 15 వేల రూపాయలు ఇస్తున్నరని, దాన్ని 24 వేల రూపాయల వరకు పెంచాలని మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యలను ఈనెల 25 వరకు యజమానులు పరిష్కరించకుంటే 27 నుండి సమ్మెలోకి వెళ్తామని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం విజయవంతం అమలవుతున్న దృష్ట్యా మహిళలకు ఇబ్బంది కాకుండా ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలను తీర్చాలని ఆయన కోరారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ఉపాధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి ఇంద్రయ్య, రాజు, భూపతి, రాజు, నాగరాజు, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండల విస్తృతస్థాయి సమావేశం

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ప్రెస్ మీట్‌తో వారు మాట్లాడుతూ బుధవారం రోజున మధ్యాహ్నం 2:00 గంటలకు లక్కం జయచంద్ర గార్డెన్ మెయిన్ రోడ్ చెల్పూర్ నందు కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విచ్చేయుచున్నారు కావున మండల ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

# దివ్యాంగులు సదరం క్యాంపును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే సదరన్ క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు.. నేడు జిల్లా కేం ద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపు ఏర్పాటు చేయడం జరిగి దని ఈ క్యాంపులో (ఈఎన్‌టి) చెవిటి,ముగా సమస్యలు ఉన్నవారితో పాటు (ఆర్థోపె డిక్)ఎముకలకు సంబంధించిన సమస్యలు ఉన్న దివ్యాంగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్ ను అందజేస్తారని తెలిపారు. కావున మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు నేడు జరగబోయే సదరం



క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్లాట్ రిజెక్ట్ అయిన వారికి అర్హత లేదన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి కార్యదర్శి జె.ఉపేందర్ రావు అధ్యక్షతన న్యాయ సేవా సదన్ హనుమకొండ నందు న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.శ్యామ్ సుందర్,





ఈ.ఆనంద్ మోహన్, ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ డి.శ్రీకాంత్, డి.డబ్ల్యు.ఓ. కె.మధురిమ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ " ఆడపిల్లలకు తమ హక్కుల గురించి తెలపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలిపారు. బాలికల హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకం గా దేశ వ్యాప్తంగా రేపు జాతీయ బాలికల దినోత్సవమును జరుపుకొంటాము అని తెలిపారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి, లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేవి బాలికల దినోత్సవం లక్ష్యాలుగా తెలిపారు. అమ్మాయిల పట్ల వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే, ఆడ,మగ మధ్య వ్యత్యాసాలు తొలగిపోతాయి అని తెలిపారు. ఆడపిల్లలను ప్రోత్సహించడంతో పాటు బాలిక హక్కుల కోసం ప్రతి ఒక్కరూ తమవంతుగా సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలలలో ఆడపిల్లల అవసరాల కనీస సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాల్సా (బాధితుల పరిహార పథకం) గురించి సవివరంగా వివరించారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని..



**హన్మకొండ, నేటిధాత్రి:**
జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ సిసి 10 (టి) బి ఎన్ ఎల్ బిసి వరంగల్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎం.ఎల్.సి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు మన హక్కు అని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి దాని ప్రత్యేకతను వివరించాలని అన్నారు.

# నేతాజీ జయంతిని దేశ్ ప్రేమ్ దివస్‌గా ప్రకటించాలి

➤ఉస్మానియా యూనివర్సిటీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి
➤ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ డిమాండ్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ లో ఏ. ఐ.ఎస్.బి రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం ఉద్యమంలో నేతాజీ అలుపెరగని పోరాటాలను చేసిన ఘన చరిత్ర నేతాజీ ది అని హకీమ్ నవీద్ అన్నారు బ్రిటీష్. పాలకులను తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహా నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అయన కొనియాడారు ,అలాంటి మహా నాయకుడి జయంతి వేడుకల లను రాష్ట్ర ప్రభుత్వం




అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరం అని వారు అవేదన వ్యక్తం చేశారు,నేతాజీ జయంతి నీ దేష్ ప్రేమ్ దివాస్ గా ప్రకటించాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కమిటి పక్షాన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కోశాధికారి రోహిత్, ముబీన్, అరవింద్, మనోజ్ ,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలి

నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ, నేటిధాత్రి:** తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదిన హైదరాబాద్ %వాదీ% స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు టిపిసిసి రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లి కార్జున్ ఖార్గే మరియు టిపిసిసి నాయకులు పాల్గొననున్నారు. ఈ సదస్సులో ప్రతి నియోజకవర్గం నుండి కార్పోరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు మరియు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టిపిసిసి నాయకులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఒక



ప్రకటనలో తెలిపారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లింగాల గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రోగ్రాంలో భాగంగా, రేగొండ మండలము, లింగాల గ్రామములో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి డాక్టర్ శ్రీనివాస్ రావు, తెలంగాణ స్టేట్ నుండి తోట శ్రీధర్ ఇన్స్పెక్షన్ చేశారు. ప్లెడ్జ్, ఐ ఈ సి, ఇనాగరేషన్, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్, మేరీ కహాని మేరీ జుబుహన్ ప్రోగ్రామ్స్ లో పాటిస్పేట్ చేశారు ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, పి ఓ ఎన్ సి డి డాక్టర్ ఉమాదేవి, వి బి ఎస్ వై నోడల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, డిస్ట్రిక్ టీం, పీహెచ్సీ టీం, పాల్గొన్నారు.

# సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బంది

**కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



**ఎండపల్లి (జగిత్యాల), నేటిధాత్రి:**
కొత్త పేట గ్రామానికి చెందిన దూస శిరీష (23) మొదటి కాన్పు తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు ఎక్కువ కావటం తో 108 అంబులెన్స్ సేవలు కోరగా 108 సిబ్బంది ఈఎంటి తమ్మడి అనిల్ కుమార్,పైలట్ సిరిపురం కిషన్ లు కొత్త పేట గ్రామానికి చేరుకుని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావటం తో సుఖ ప్రసవం చేయగా పండంటి బిడ్డ పాప కు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం జగిత్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు.

# కమిటీ పేరుతో కులదైవాన్ని బజారుకిడుస్తున్నారు

- నవాబుపేట మండలంలో అన్ని గ్రామాల గిరిజనులు కలిసి కమిటీలు వేయాలి.
- ఈనెల 28వ తేదీ ఆదివారం రోజు సేవాలాల్ ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక.



**హబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో బంజారాల ఆరాధ్య దైవము సంత్ సేవాలాల్ మహారాజ్ అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడుగా భావిస్తారు. అతను 1739/02/15 తేదీన అనంతపూర్ జిల్లా రాంజీ నాయక్ తండాలో జన్మించాడు. ఈయనకు సేవలాల్ అని నామకరణం చేశారు. సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఒక తెలంగాణలో తప్ప వేరే రాష్ట్రాలలో ఎక్కడ జరుపుకోరు. తెలంగాణ రాష్ట్రంలో పవిత్రమైన గిరిజనుల ఉత్సవ కమిటీల పేరుతో కులదైవాన్ని బజారు కీడుస్తున్నారని నవాబుపేట మండల గిరిజన నాయకులు అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సోమవారం రోజు గిరిజన భవన్‌లో వివిధ గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు సమావేశమై కమి టీ అధ్యక్షుడిగా లింభ్య నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిం దని, కొన్ని పత్రికల్లో వచ్చిన కథనం వాస్తవం కాదని మంగళవారం రోజు నవాబుపేట మండల కేంద్రంలోని గిరిజన భవన్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మండలంలోని కొంతమంది గిరిజన నాయకులు వారి ప్రోత్సలం ఉపయోగించుకోవాలని, వాళ్ల ఇష్టానుసారంగా కమిటీ ఏర్పాటు చేశారని, కమిటీ పేరుతో కులదైవాన్ని బజారుకిడు స్తున్నారు. ఇలాంటివారు బంజారాలకు న్యాయం చేకూరకుండా వాళ్ల రాజకీయ లబ్ధి కోసం కమిటీని ఏర్పాటు చేశారని, నవాబుపేట మండలంలోని బంజారాల మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్నాయని వారు మండిపడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల గిరిజన నాయకులు కలిసి ఈనెల 28వ తేదీ ఆదివారం రోజు నవాబుపేట మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో నూతన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ని ఎన్నుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల గిరిజన నాయకులు పాల్గొనాలని బంజారా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కోశాధికారి వి.నీల్య నాయక్, ప్రధాన కార్యదర్శి కే.భాస్కర్ నాయక్, వి.తారా సింగ్, కే.శంకర్ నాయక్,వి. గోపీచంద్, వి భాస్కర్, కే. సేవ్య నాయక్, కే. రమేష్ ఆర్.ఎం.పి, కే. గోవింద్, ఎస్.కిష్యా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్ర బోస్ 127 వ జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటి ధాత్రి:**
భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడంలో కీలక పాత్ర వహించి. జననం తప్ప మరణం ఎరగని మహా వీరుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 127 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఫోరం అధ్యక్షులు ఆ మహ నీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు చిగుళ్ళపల్లి నర్సింలు మాట్లాడుతూ, ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశానికి స్వతంత్రం తీసుకువచ్చారని, భారతదేశ విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి, బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి చేశారని, భావితరాలకు ఆదర్శమూర్తిగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు బి.విజయ్ కుమార్,సి. వెంకటేశ్వరప్ప,కే. శివ స్వామి, ఏ. వేణునాథం,ఏ.అశోక్,జి. పండరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:**
నేతాజీ కన్నా కలలు అందరు కలిసి సాధించాలి మంగళవారం, జయంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.శేరిలింగం పల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు.నేతాజీ తన జీవితం అంత దేశం కోసం అంకితం చేశారని గుర్తుచేసుకున్నారు. నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవానం లాంటిదేనని,జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారన్నారు. దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడని.ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న,నేతాజీ కన్నా కలలు అందరు కలిసి వాటిని సాధించాలని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.తద్వారా ప్రపంచంలో శాంతి,సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బలరాజ్ యాదవ్,గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్,యాదగిరి,శివ గౌడ్,విజేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజు ముదిరాజ్,ప్రవీణ్ ముదిరాజ్,బాలకృష్ణ,జగదీశ్,వెంకటేష్ ముదిరాజ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# 26న కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ

**సీపీం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ సమావేశం జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి అవలంబిస్తున్నరైతు,కార్మిక, వ్యవసాయ వ్యతిరేక విధానాల వల్లరైతులకు నష్టం జరుగుతుందన్నారు. రైతు ఉద్యమ సమయం లోప్రధానమంత్రి లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి రైతు సమస్యలను మరిచిపోయారని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతులు పండించిన అన్ని ధాన్యాలకు మద్దతు ధర గ్యారంటీ చట్టం చేసి అమలు చేయాలనివార న్నారు. రుణ విముక్తి చట్టం చేయాలని పంట నష్టపోయిన రైతులకు పంటల భీమా పథకం అమలుచేసిపూర్తి స్థాయిలో రైతులకు నష్టపరిహారం అందేలా కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారన్నారు. రాముడు పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయం చేస్తున్నారనివారన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికిప్రజలు తగిన బుద్ధి చెబుతారనివారన్నారు.ప్రజలు పేదరికం తోటి అల్లాడుతుంటే పేదరికన్నీ నిర్మూలించకుండా ఫ్యాషన్ రాజకీయాలు చేస్తున్నారనివారన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం చందూరు మండల కార్యదర్శి ముగుదాల వెంకటేశం సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, సిపిఎం నాయకులుకంచర్ల రవి, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

- డిఆర్‌డిఓ నక్క శ్రీనివాస్
- పునరావాస కాలనీలలో నిరుద్యోగ యువత
- అవగాహన సదస్సులకు 210 మంది అభ్యర్థులు హాజరు



**వేములవాడ, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పునరావాస కాలనీలలో నిరుద్యోగ యువత ప్రభుత్వం అందించే శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఓ నక్క శ్రీనివాస్ అన్నారు . మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాబార్డ్ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మంగళవారం వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ, కొడుముంజ ఆర్ %ఆ% ఆర్ గ్రామాలు, ఇల్లంతకుంట మండలం లోని అనంతగిరి ఆర్ %ఆ% ఆర్ గ్రామాలలో 18-50 సంవత్సరాలలోపు గల 10వ తరగతి పాస్/ఫెయిల్, ఇంటర్, ఐ టి ఐ / పాలిటెక్నిక్, డిగ్రీ, బీ టెక్ మరియు టెక్నికల్ అర్హతలు గల నిరుద్యోగ యువతీ యువకులకు వారు ఎంపిక చేసుకున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి సదస్సుకు సుమారు 210 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఓ నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ నాబార్డ్ సౌజన్యంతో మహిళా సభ్యులకు, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం, లైవ్లీహుడ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద ఎంపిక చేసుకున్న అంశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ హెచ్ జి మహిళా సభ్యులకు 15 రోజుల శిక్షణ కార్యక్రమాలలో మధ్యాహ్నం భోజన సదుపాయం తో పాటు స్టైఫండ్ కూడా అందించనున్నట్లు తెలిపారు.

# లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

**మాజి మంత్రి కొప్పుల**



**జగిత్యాల, నేటిధాత్రి :**
జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలకై ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. 10 ఏండ్ల లో ఎవర్ని ఇబ్బంది పెట్టకుండా అభివృద్ధి చేసింది కేసీఆర్ సర్కారు, రైతులు నారు వేసి నీటి కోసం ఎదురుచూస్తున్నారు. రైతు బంధు, రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ లది విభిన్న వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన వాగ్దానాలు తప్పించునే యత్నంలో కాంగ్రెస్ సర్కారు ఉంది,ఆరు గ్యారెంటీల అమలుకు మార్చి 17 తేదీతో 100 రోజులు నిండుతాయి. లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి. ఎన్నికల కోడ్ పేరుతో ఆరు గ్యారెంటీల నుండి తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభు త్వం చూస్తుంది ఆరు గ్యారెంటీల పై అభ య హస్తం పేరుతో 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర లో ప్రజల నుంచి కుటుంబం పూర్తి వివ రాలతో దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు మళ్లీ ఇంటింటికీ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది, ఈ దరఖాస్తులు ఎందుకు తీసుకున్నట్లు, మళ్ళీ సర్వే ఎందుకు నిర్వహిస్తున్నట్లు అని,కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం, అని పేర్కొన్నారు,ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం, ఈ కాళేశ్వరం నిర్మించింది ప్రఖ్యాత ఎల్ అండ్ టీ కంపెనీ.మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో 20.వ పిల్లర్ కుంగడంతో పక్కనే ఉన్న 19, 21, పిల్లర్ల పై భారం పడింది,ఈ మూడు పిల్లర్లను డైమండ్ కటింగ్ తో తొలగించి తిరిగి నిర్మిస్తే సరిపోతుందని ఇఎన్ సి,పేర్కొంది,వంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలసింది పోయి మంత్రులు మేడిగడ్డ పర్యటనలు చేస్తూ విచారణ పేరుతో మరమ్మతు పనులను ప్రభుత్వం జాప్యం చేస్తున్నది..ఈ క్రమంలో బ్యారేజీ పై రోజుకో అసత్య ప్రచారం తెరపైకి తెస్తున్నారు.. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ లపై విజిలెన్స్ కమిటీ ఎందుకు వేయలేదు,బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటాం, ఏ ఒక్కరిపై అక్రమ కేసు బనాయించిన ఎదుర్కొని పోరాడుతాం అని కొప్పుల ఈశ్వర్ అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల, ఎమ్మెల్యేలు డా.సంజయ్ కుమార్, డా.కల్వ కుంట్ల సంజయ్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జడ్పి చైర్ పర్సన్ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్ రావు పాల్గొన్నారు.

# బోరు మోటర్ దొంగలను పట్టుకున్న ఎస్సై



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం గత కొన్ని రోజుల నుండి బోర్ మోటార్ పైపులు దొంగతనాలు జరిగిన విషయంలో కేసులు నమోదు చేసి పరిశోధన చేపట్టి నిందితుల కోసం గాలిస్తుండగా తేదీ 23:01:2024 మంగళవారం రోజున రసూల్ పల్లి బస్ స్టేజ్ వద్ద వాహనాలు తనికి చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు కలసి దొంగతనం చేసిన ఒక బోర్ మోటార్ పైపును బైక్ మీద పెట్టుకుని అమ్మకానికి తీసుకుని వెళుతుండగా వాళ్లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుల వివరాలు కుమ్మరి వెంకటేష్, కామెర రాజ్ కుమార్, సల్లూరి రాజేష్ గుడిపల్లి లోని వెంకటాపురం గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. వీరు ముగ్గురు కలిసి ఇప్పటివరకు రాత్రి సమయాలలో జైపూర్ మండల%శీ% శివారులోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 5 బోర్ మోటర్ పైపులను దొంగిలించామని చెప్పారు. అందులో ఒకటి మందమర్రిలో గుర్తుతెలియని వ్యక్తికి అమ్మినట్టుగా చెప్పారు. ఇంకా మూడు బోర్ మోటర్లు నస్పూర్ లోని సీతారాం పల్లి కి చెందిన గుంజపడుగు తిరుపతి మరియు అశోక్ లకు అమ్మి మిగిలిన ఒక మోటర్ ను అమ్మకానికి తీసుకెళ్తుండగా పట్టుబడినారు. నిందితులు చూపించిన ప్రకారం గుంజపడుగు తిరుపతి గుడిపల్లి శివారులో అతని వ్యవసాయ భూమి వద్ద అదుపులోకి తీసుకొని అతను ఉన్నటువంటి మూడు బోర్ మోటార్లను సీజ్ చేయడమైనది. మరియు నిందితులు దొంగతనానికి వాడిన వారి యొక్క బైకును కూడా సీజ్ చేసి నిందితులను రిమాండ్ కు పంపించడం జరిగింది. విద్యుత్ మోటార్ల దొంగతనం కేసులు నమోదైన వెంటనే సిబ్బందితో కలసి స్వల్ప వ్యవధిలో దొంగలను గుర్తించి పట్టుకున్నందుకు గాను ఎస్సై ఉపేందర్ రావు తోపాటు ఏఎస్ఐ హబీబ్, ఏఎస్ఐ ఇజాజ్, కానిస్టేబుల్ సుబ్బారావు, సత్యనారాయణ, భాస్కర్ సిబ్బందిని ఏసిపి బాలసాని మోహన్, సి ఐ రమేష్ బాబు అభినందించారు. వ్యవసాయ బోరుబావులకు సంబంధించిన విద్యుత్ మోటార్లు చోరీకి గురికాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజున స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ముఖ్యమని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్య స్థాపనలో మీరంతా భాగస్వాములు కావాలని అన్నారు, కార్యకర్తలు కష్టపడి పార్టీ కోసం పని చేస్తే తప్పకుండా వారికి న్యాయం జరుగుతుందని రాబోయే కాలంలో వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు, అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలో గత పాలకులు చేసిన అవినీతిని బయట పెట్టేంత వరకు నిద్రపోనని అన్నారు, కమిషన్ల కోసం కాంట్రాక్టు పనులను చేశారే తప్ప భూపాలపల్లి నియోజకవర్గం లో అభివృద్ధి పనులు అనేవి జరగలేదన్నారు, అక్రమంగా లాక్కున్న పేదల భూములను తప్పకుండా పేదలకు చెందేటట్లు చేస్తానని, నియంత పాలన నుంచి మంచి రోజులు కాంగ్రెస్ కార్యకర్తలు కు వచ్చాయని కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని వారికి ఈ ఆపద వచ్చిన వారి వెన్నంటే ఉంటానని అన్నారు, భూపాలపల్లి నియోజకవర్గఅభివృద్ధి నా ధ్యేయమని కార్యకర్తలే నా బలమని అన్నారు, గత పాలకులు నియోజకవర్గంలో వరదలు వచ్చి చెరువులన్నీ తెగిపోతే కనీసం వాటిని మరమ్మత్తులు చేసి రైతులకు ఉపయోగంలోకి తేలేదని ఇదే వారి యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనంఅని అన్నా రు, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదృష్టికి తీసుకెళ్లాగా వారు సాను కూలంగా స్పందించి త్వరలోనే సమస్య లను పరిష్కారం చేస్తానని అన్నారు, రాబోయే గ్రాడ్యుయేట్ పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు కాంగ్రెస్ అభ్య ర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించా లన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఆర్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రె స్ నాయకులు రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దబ్బేట రమేష్, జిల్లా నాయకులు అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు సాయిలు, టౌన్ అధ్యక్షులు బుర లక్ష్మణ్ మండల్ నాయకులు బుర్ర శ్రీనివాస్ చిలుముల రాజ మొగిలి, మండల యూత్ ఉపాధ్య క్షులు అల్లకొండ కుమార్, మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన పత్రిక విలేకరులు



**బోయినిపల్లి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ఎస్సై శ్రీకాంత్ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పత్రిక విలేకరులు ఎస్ఐ శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పువ్వుల బొకే అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సీమ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి, నేటి ధాత్రి పెంతల సంపత్, గమనం రిపోర్టర్ మహేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నీ కలిసిన భూత్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమించబడిన డాక్టర్ మల్లురవి ని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్, మైనార్టీ టౌన్ అధ్యక్షులు జమీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమిస్తాపూర్ మచ్చేందర్ మరియు కప్పట వేణు కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన యన్మన్ గండ్ల బ్రదర్స్



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఎమ్మెల్సీ పదవికి ఎన్నికైన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన వాజిద్ మహేష్, హమీద్ మహేక్ బ్రదర్స్ ఇద్దరు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు.




**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999